వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 253 | శనివారం | 13 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




## సైలెన్సర్లు మార్చితే క్రిమినల్ కేసులు

ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

8లో

# సైబర్ నేరాలపై వార్



- ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఓ అధికారి
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సైబర్ వారియర్స్
- కేసుల ఛేదనకు ప్రత్యేక కార్యాచరణ
- నేరాలపై అవగాహన కల్పనకు కృషి
- బాధితులకు సత్వరమే న్యాయం

లక్కీ డిప్‌లో మీకు ఉచితంగా కారు వచ్చింది.. లింక్ ఓపెన్ చేస్తే కారు వివరాలు తెలుస్తాయంటూ వచ్చిన మెసేజ్‌కి స్పందించి దానిని క్లిక్ చేశా అంతే.. క్షణాల్లో నా బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న డబ్బులన్నీ పోయాయంటూ ఒకరు, మీకు ఉచిత గిఫ్ట్ వచ్చింది తీసుకునేందుకు కింది లింక్ ఓపెన్ చేయమంటే చేశా నా బ్యాంక్ బ్యాలెన్స్ జీరో అయిందంటూ మరొకరు, ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మీకు అనుకోని అదృష్టం కలిసి వచ్చింది.. మీ పిన్ నెంబర్ చెబితే బ్యాంక్ అకౌంట్‌లో లక్షల రూపాయలు జమ అవుతాయంటూ నమ్మబలకడంతో పిన్ నెంబర్ చెప్పా.. దీంతో నా ఖాతాలో డబ్బులు జమ కావడం దేవుడెరుగు ఉన్న డబ్బులు మొత్తం పోయాయంటూ మరో బాధితుడు పోలీసులను ఆశ్రయించిన సంఘటనలు సర్వసాధారణంగా మారాయి. నిత్యం ఎక్కడ చూసినా ఆన్ లైన్ మోసాలే దర్శనమిస్తున్నాయి. జెట్ స్పీడ్‌తో సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు చేరువ అవుతుంటే అంతకు రెట్టింపు స్పీడ్‌తో సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఇలాంటి సైబర్ నేరాల కట్టడికి పోలీస్ శాఖ సాంకేతికతతో ముందుకు వస్తోంది. సైబర్ వారియర్స్ అంటూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఓ అధికారిని నియమించడంతో వారు సైబర్ నేరాలు, నేరగాళ్లపై యుద్ధం ప్రకటిస్తున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి



వివరాలు 2లో..



## చామంతులతో అమ్మవారికి అభిషేకం

నగరంలోని సుప్రసిద్ధ భద్రకాళీ దేవస్థానంలో శనివారం ఐదో రోజు వసంత నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం అమ్మవారికి లక్ష తెలుపు రంగు చామంతులతో పుష్పార్చన చేశారు. ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. – వరంగల్ వాయిస్, వరంగల్



8లో

## కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు

వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

చిట్యాల మండలం ముఖ్య కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం



8లో

## టాలెంట్ హంట్‌కు హాజరుకండి

మంత్రి సురేఖను ఆహ్వానించిన హ్యాండ్ బాల్ గేమ్ అసోసియేషన్

# సైబర్ నేరాలపై.. 'వార్'








**ప్రతి పోలీస్ స్టేషన్ లో ఓ అధికారి**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సైబర్ వారియర్స్**

**కేసుల ఛేదనకు ప్రత్యేక కార్యాచరణ**

**నేరాలపై అవగాహన కల్పనకు కృషి**

**బాధితులకు వెంటనే న్యాయం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సైబర్ నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో రోజుకు ఒకటి, రెండు ఘటనలు బయటపడగా, ఇప్పుడు కుప్పలు తెప్పలుగా ఈ కేసులు నమోదవుతున్నాయి. ఓటీపీ, ఓఎల్ఎక్స్, గిఫ్ట్ కూపన్, లింక్ అంటూ మోసాలకు పాల్పడిన సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు రూట్ మార్చి ఇన్వెస్ట్ మెంట్స్, పార్ట్ టైం జాబ్స్, టాస్క్ పేరున దాడులు చేస్తున్నారు. వరంగల్ కమిషనరేట్ లో రోజుకు సగటున 30 వరకు ఇలాంటి సైబర్ ఫ్రాడ్స్ బయటపడుతుండగా, నెలకు వెయ్యి మంది వరకు మోసాల బారిన పడుతున్నారు. కాగా, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి జరిగే ఈ సైబర్ దాడులను ఛేదించడానికి పోలీసు శాఖ నూతనంగా సైబర్ వారియర్స్ టీంను ఏర్పాటు చేసి సైబర్ నేరాలపై వార్ ప్రకటించింది.

### జనాల అమాయకత్వమే ఆసరా..

సైబర్ నేరగాళ్లు జనాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నారు. స్మార్ట్ ఫోన్ యూజర్లతో కాంటాక్ట్ లోకి వచ్చి ఓటీపీలు, లింక్ లు, ఇన్స్టాల్ చేసుకునే యాప్స్ ద్వారా వారి డేటాను తమ గుప్పిట్లోకి తెచ్చుకొని వారి ఖాతాల్లోని డబ్బును కాజేస్తున్నారు. ఎక్కువగా యూపీ, రాజస్థాన్, ఢిల్లీ, ఝూర?ండ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన దుండగులు ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. మల్టీనేషనల్ కంపెనీల్లో పెట్టుబడులు, టాస్క్ ఇవ్వడం, మీ అకౌంట్ లో అప్పనంగా పడిన కోట్లాది రూపాయలను విత్ డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ కట్టాలంటూ చెబుతూ అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.

### యువతే టార్గెట్...

ఇలాంటి సైబర్ నేరాలకు ఎక్కువగా చదువుకున్న యువతే బలవుతున్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది మొత్తంగా 329 కేసుల్లో ఎఫ్ఎస్ఐఆర్ కాగా, అందులో దాదాపు సగం కేసులు ఇన్వెస్ట్ మెంట్, టాస్క్ బేస్డ్ ఫ్రాడ్స్ ఉన్నాయి. ముఖ్యంగా చదుకున్న యువతకు డబ్బు ఆశ చూపెడుతూ వారి అవసరాలను తీర్చుతామంటూ నమ్మించి ఇన్వెస్ట్ మెంట్, టికెట్ బెట్టింగ్ లాంటి వాటిల్లోకి లాగుతున్నారు. దీంతో ఆ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న యువకులు ఏమీ చేయలేక విలవిల్లాడుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలూ ఉన్నాయి.

### వేలల్లో కేసులు..

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో సైబర్ నేరాలు ఇటీవల ఎక్కువయ్యాయి. వేలల్లో కేసులు నమోదవుతుండగా కొంతమంది చిన్న అమౌంట్ కు ఫిర్యాదు చేయడమెందుకులే అని వదిలేస్తుండగా, మరికొందరు పెద్ద మొత్తంలో పోగొట్టుకున్నా పరువు పోతుందని ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. దీంతో పోలీసుల దృష్టిలో చాలా తక్కువ కేసులు కనిపిస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని రూ.వేల నుంచి రూ.లక్షలు పోగొట్టుకుంటున్నవారు ఉంటుండగా, క్షేత్రస్థాయి ఇబ్బందుల దృష్ట్యా పోలీసులు రూ. లక్ష, అంతకంటే ఎక్కువ మోసం జరిగిన కేసుల్లోనే ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేస్తున్నారు.

### సెల్ఫ్ మిస్టెక్స్‌తో..

సైబర్ నేరాలు ప్రజల స్వయం అపరాధాలతోనే ఎక్కువవుతున్నాయి. సంబధం లేని లింక్స్ మన ఫోన్‌కు వస్తే వెంటనే వాటి పూర్వపరాలు తెలుసుకోకుండా ఓపెన్ చేయడం, ఓటీపీ, క్రెడిట్, డెబిట్ కార్డు సమాచారం ఆన్ లైన్ సైట్లలో షేర్ చేసుకోవడం లాంటి వాటి వల్ల సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. కాబట్టి జనాలు అవగాహనతో మెలగాల్సిన అవసరం ఉందంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు. అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చంటున్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాల ఫ్రాడ్ బారిన పడితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదంటే నేషనల్ సైబర్ క్రైమ్స్ సైట్ లో ఫిర్యాదు చేయొచ్చని పేర్కొంటున్నారు.

### కట్టడికి సైబర్ వారియర్స్

సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక్కొక్కరి చొప్పున సైబర్ వారియర్స్ ను నియమించింది. సైబర్ వారియర్స్ ప్రత్యేకంగా సైబర్ నేరాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదిస్తారు. డబ్బు పొగొట్టుకుంటే వెంటనే రికవరీ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తారు. అలాగే సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తారు. సైబర్ వారియర్స్ తో సైబర్ నేరాల కట్టడికి పోలీసు శాఖ మరో ముందడుగు వేసిందని చెప్పొచ్చు.

# జిల్లాలో 150 కొనుగోలు కేంద్రాలు

**పది రోజుల క్రితమే ప్రారంభం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని, అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, కమలాపూర్ మండలం అంబాల, కమలాపూర్ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు. పది రోజుల క్రితమే జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఐకేపీ, పీఏసీఎస్ ల ద్వారా 150 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని, ధాన్యం నాణ్యంగా ఉండే విధంగా రైతులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే యంత్రం (ప్యాడి క్లీనర్ )అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ యంత్రంతో ధాన్యాన్ని శుభ్రం చేయించాలన్నారు. ధాన్యంలో తేమ, తాలుశాతం లేకుండా రైతులు చూసుకోవాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి రైతులకు పేమెంట్ అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, అగ్రికల్చర్ ఏడి దామోదర్ రెడ్డి, తహసిల్దార్లు చల్ల ప్రసాద్, మాధవి, సివిల్ సప్లై డీటీ కృష్ణ, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేగా రాజీనామా చేయ్

**మంద కృష్ణ మాదిగ డిమాండ్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** కడియం శ్రీహరి విలువలు లేని రాజకీయాలు చేస్తున్నాడని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలువలకు కట్టుబడి ఉంటానంటూ గొప్పగా చెప్పుకొనే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి నీ విలువలు నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే.. నీ పార్టీలో ఉన్న రాజగోపాల్ రెడ్డిని చూసి నేర్చుకో.. లేకుంటే బీజేపీలో ఉన్న ఈటెల రాజేందర్ ను ఆదర్శంగా తీసుకొని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదే స్టేషన్ ఘన్ పూర్ నుంచి మళ్ళీ పోటీచేసి నీ విలువ నిరూపించుకోవాలన్నారు. గతంలో రేవంత్ రెడ్డి ఒక పార్టీలో గెలిచి ఇంకొక పార్టీలోకి పోతే రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేసిన నీకు ఆ నిబంధన వర్తించగా అంటూ ప్రశ్నించారు. స్వార్ధ పూరిత రాజకీయాలు చేస్తున్న నీకు నన్ను విమర్శించే హక్కు లేదన్నారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, కొత్తపల్లిగోరి :** మండలంలోని చిన్నకోడెపాక(దత్తపల్లె) గ్రామంలో శనివారం ఘనంగా శ్రీ అనఘాదేవి సమేత శ్రీ అనఘస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారి చేతుల మీదుగా జరిగింది. ఈ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను స్వామి వారు ఆశీర్వదించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# తప్పుడు ఫిర్యాదుపై జరిమానా




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఏదైనా కోర్టులో కేసు విచారణ అయి నిరూపణ అయితే దోషులకు శిక్ష పడడం సర్వ సాధారణంగా చూస్తాం. కానీ ఇందుకు భిన్నంగా ఓ కేసులో తప్పుడు ఫిర్యాదు చేసి కోర్టు విలువైన సమయాన్ని వృథా చేశారని ఒకరికి పది రోజుల్లో రూ.50 వేలు జరిమానా చెల్లించాలని లేదా మూడు నెలలు జైలు శిక్ష విధించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా కోర్టులో చోటుచేసుకుంది. స్పెషల్ పోక్సో కోర్టు పీపీ కీసర పద్మాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర పోలీసు స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని 2023 సెప్టెంబర్ 22న బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన అప్పటి ఎస్సై రాజు విచారణ చేపట్టి అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ పక్షాన స్పెషల్ పోక్సో కోర్టు పీపీ పద్మాకర్ రెడ్డి కోర్టులో వాదించగా సాక్షులను ప్రవేశ పెట్టే సందర్భంలో ఫిర్యాదుదారులు వాంగ్మూలం ఇచ్చేటప్పుడు తాను తప్పుడు కేసు పెట్టానని ఒప్పుకున్నారు. దీంతో ఆగ్రహించిన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పది రోజుల్లో రూ.50 వేల జరిమానా చెల్లించాలని లేదా మూడు నెలలు జైలు శిక్ష విధించాలని తీర్పు ఇచ్చారు. విలువైన కోర్టు సమయాన్ని వృథా చేశారని జిల్లా జడ్జి ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసత్య ప్రచారాలు, తప్పుడు ఫిర్యాదులతో కోర్టును తప్పుదోవ పట్టించాలని చూస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. తప్పుడు కేసు పెట్టి పోలీసులను కూడా తప్పుదోవ పట్టించొద్దని హెచ్చరించారు.

# అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎనుమాముల ఎస్ఆర్ నగర్ లో బొడ్రాయి, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, కమ్మాగోని ప్రభాకర్ గౌడ్, బుచ్చిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ సీనియర్ నాయకులు అడుప మహేష్, పత్రి రాజేష్, పస్తం శంకర్ పురాణం రవి, షేక్ జావేద్, పైసా మహేష్, పత్తి కుమార్, చోటు, బబ్బులు, యూసుఫ్, గూడూర్ కృష్ణ, కార్యకర్తలు, ఎస్సార్ నగర్ గ్రామ పార్టీ నాయకులు రాకేష్, స్టాలిన్ తో పాటు కార్యకర్తలు, గ్రామ ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం

## న్యూడెమోక్రసీ నేతలు సాధినేని, మధు పిలుపు




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సదస్సు మహబూబాబాద్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో జరిగింది. గౌని ఐలయ్య, బండారి ఐలయ్యల అధ్యక్షతన జరిగిన సదస్సులో సాదినేని, మధులు ప్రసంగిస్తూ మణిపూర్ లో మైనారిటీ తెగలపై ఎడతెగని హత్యాకాండ కొనసాగిస్తున్నారని, రామ మందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు తదితర చట్టాలతో మైనారిటీలను కేంద్రంగా చేసుకొని దాడులు చేస్తూ, వారిని అభద్రతా భావానికి గురిచేస్తున్నారని అన్నారు. వామపక్ష తీవ్రవాదం, అర్బన్ నక్సలైట్లు లాంటి ముద్రలతో మేధావులపై, లౌకిక, ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని అమలు చేస్తున్నారని, రాజ్యాంగ పరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నదన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చ చూసే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలని, ఈ పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని, దాని మిత్రపక్షాలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీల తరపున పిలుపునిచ్చారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోకాళ్ల మురళీక్రిష్ణను గెలిపించాలని, తద్వారా ప్రతిఘటనా పోరాటాలకు మద్దతు నందించాలని సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధులు పిలుపు నిచ్చారు. ఈసదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ల మురళీక్రిష్ణలు ప్రసంగించారు. ఈ సదస్సులో పార్లమెంటు ఎన్నికల కన్వీనర్ గా జే సీతారామయ్య, కో కన్వీనర్ గా బండారి ఐలయ్య, ఎన్నికల ఏజంటుగా గౌని ఐలయ్యతో పాటు 14 మందితో ఎన్నికల స్టీరింగ్ కమిటీని ఎన్నుకొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనం నుంచి వివేకానంద సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పార్టీల, ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు జడ సత్యనారాయణ, నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, శివ్వారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలం, తుపాకుల నాగేశ్వరరావు, ఊకె పద్మ, మోకాళ్ల రమేశ్,హెచ్ లింగ్యా, గౌని నాగేశ్వరరావు, చారి హరీష్, బట్టు చైతన్య, బోనగిరి మధు, తిరపతమ్మ, కొక్కు సారంగపాణి, తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

## యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా బండి నర్సింహ రావు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** పోరాటాల ద్వారానే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహరావు అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోర్నకల్ మండల కేంద్రంలోని విద్యావనరులు కార్యాలయ సమీపంలో సీనియర్ ఉపాధ్యాయులు తుమ్మ వెంకటప్పయ్య యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బండి నర్సింహరావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం సుదీర్ఘ పోరాట చేసి పరిష్కరించిన చరిత్ర యూటీఎఫ్ సొంతమన్నారు. ఐక్య ఉద్యమాలతో ఉమ్మడి రాష్ట్రం తో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 11 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి పాలకుల వైఖరిని ప్రశ్నించిన ఏకైక సంఘం యూటీఎఫ్ అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, వివేక్, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, సీనియర్ నాయకులు కాసు మారెడ్డి, ఎండీ అమీన్, సోమనబోయిన శ్రీను, సాత్విక్, నిజామియా, అమీనా, శకుంతల, శాంత కుమారి, సాహెబ్ అలీ, హచ్చ నాయక్, రాములు, సీతారాములు, లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువజనులకు వైట్ షర్ట్స్ పంపిణీ




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దళిత రత్న ప్రజారత్న తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు ఉపాసక బొమ్మల కట్టయ్య జయంతి సందర్భంగా ఏప్రిల్ 2న ఏర్పాటు చేసిన ఫౌండేషన్ పేరు మీద బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా శనివారం అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు వైట్ షర్ట్స్ ప్రదానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, భవన్ కమిటీ అధ్యక్షుడు నీలం మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నాగపురి సంజయ్ బాబు, మహిళా నాయకురాలు తరాల రాజమణి, వార్డు పెద్దమనిషి కడారి కుమార్ పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. దళితరత్న బొమ్మల్ల కట్టయ్య ఏ ఒక్క వర్గానికో, కులానికో, మతానికో సంబంధించిన వ్యక్తి కాదని, అణగారిన పేద వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అందరికీ నాయకుడని తెలిపారు. అలాంటి మహానుభావుడి ఆశయాలకు అనుగుణంగా నేడు బీకే ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమని అతిథులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బొమ్మల రాంప్రసాద్, ఎలుక సిద్ధార్థ, భక్తుల రమేష్ బాబు, గోకర రమేష్ బాబు, మగ్గిడి సుధాకర్, తరాల సారయ్య, ఒంటెల సురేష్, గోకారపు రమేష్, తదనంతరం సుమారు 50మంది యువకులకు వైట్ షర్ట్స్ అందజేశారు.

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా డి.ఐశ్వర్య, మండల విద్యా శాఖాధికారిగా ఎస్.క్రాంతికుమార్, జిల్లా విద్యాశాఖాధికారిగా ఎన్.వరుణ్ లు వ్యవహరించారు. అదే విధంగా ఉపాధ్యాయులుగా లక్ష్మణ్, రాఘవ, అభిరామ్, నిక్షిత, నక్షత్ర, దినేష్, శ్రీకాంత్, మమత, తేజస్విని, ఉత్తమాచారి, శ్రీవిద్య, క్రిష్ లు తరగతులు నిర్వహించారు. అనంతరం జరిగిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ఓదెలు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత స్థానం గురువుదని, అటువంటి గురువుగా విద్యార్థులు వ్యవహరించడం గొప్ప వరమని తెలిపారు. భావి భారత నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమైందని, విద్యార్థులందరూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, ప్రణాళికా బద్ధంగా విద్యనభ్యసించాలని కోరారు. సాధారణ విద్యతో పాటు రాజ్యాంగ విలువలను పాటిస్తూ, దేశభక్తి, భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ గౌరవించి నడుచుకోవాలన్నారు. ప్రపంచ యువతకు ఆదర్శమైన స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ కెరటం వలె ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో సామాజిక విలువలు వేగంగా క్షీణిస్తున్నాయని, వాటిని తిరిగి పునరుద్ధరించే బాధ్యత నేటి విద్యార్థులదేనని, అందుకు ప్రతీ ఒక్క విద్యార్థి కంకణ బద్ధులు కావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కమలాకర్, వెంకటేష్, వనిత, వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, శ్రీధర్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

శనివారం 13, ఏప్రిల్ 2024
www.warangalvoice.net

# బీజేపీలో కొనసాగుతున్న చేరికలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీలోకి వలసలు పర్వం కొనసాగుతోంది. శనివారం పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలో భారీ ఎత్తున వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం పురోగమిస్తుందని భావించిన ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఉత్సాహంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకుడికి కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాయబారపు వివేక్, వార్డు సభ్యులు రాయబారపు రమాదేవి, నల్ల రమేష్, నల్ల దేవేందర్, ఆగబోయిన దేవేందర్ గౌడ్, ముద్రబోయిన దురయ్య, నాగరాజు, సరస్వతి, రమ, రజిత, స్వరూప, యశోదా తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ యాకంతం గౌడ్, నాయకులు కొయ్యాడ రాజు, రంగు కుమార్, చీమల భిక్షపతి, శ్రీనగర్ మాజీ ఉప సర్పంచ్ విజయ్, యువ నాయకులు బోట్లమధు, దెబ్బేట యాలాద్రి, మాజీ ఎంపీటీసీ చింత నెక్కొండ, బూత్ కన్వీనర్లు రఘు వరణ్, అశోక్, శక్తి కేంద్ర ఇంచార్జి మోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కూతురు రసజ్ఞకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న రాంపెల్లి నీలకంఠయ్య కుమార్తె కుమారి రసజ్ఞ 2018 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేసుకుని ఇటీవల ఎంబీబీఎస్ పట్టాను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఏసీపీ బి.నందిరాం కుమారి డాక్టర్ రసజ్ఞను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్ స్పెక్టర్ టి.గోపి మట్టేవాడ ఎస్సై విట్టల్, కుమార్ , నవీన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావ్యను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కొండా దంపతుల ఆదేశానుసారం 20వ డివిజన్ లో కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జులు, ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేపటి అబ్నుష్ ఫంక్షన్ హాల్ పార్లమెంట్ సభకు భారీగా జనం తరలిరావాలని కార్యకర్తలను కోరారు. ఎంపీ ఎన్నికలో భారీ మెజారిటీ రావాలని, రేపటి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సతీష్ బాబు, మహిళా అధ్యక్షురాలు లావణ్య నమీండ్ల, బూత్ కన్వీనర్ తోట బాలరాజు, జన్మ వేణు, ఫయాజ్, కూరాకుల చంద్రశేఖర్, పి.శివ ప్రసాద్, దేవరాజ్, వంశీ, పెండ్యాల కొమురయ్య, ప్రశాంత్, జి. దేవనూరి, రవి, బిట్టు, ఎండీ ఆఫీస్ మక్బుల్, ఎండీ పాషా, సారంగపాణి, కంప ప్రకాష్, శ్రీకాంత్, నటరాజు, లక్ష్మీనారాయణ, చిరంజీవి, లక్ష్మీకాంతం, గోవర్ధన్, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్ లో రేపు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర పర్యాటక దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్, వరంగల్ పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. కాబట్టి పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆయా మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మండల, పట్టణ పార్టీ కార్యవర్గం, జడ్పీటీసీలు ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, గ్రామ, బూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎన్ ఎస్ సీఐ, యువత, మహిళ, మైనార్టీ, ఎస్సీ వివిధ డిపార్ట్మెంట్ల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తప్పక సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని పరకాల ఎమ్మెల్యేరేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు

## పరకాల అసెంబ్లీ ఎస్టీ మోర్చా ఇంచార్జిగా పాలకుర్తి తిరుపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల అసెంబ్లీ ఎస్టీ మోర్చా ఇంచార్జిగా పాలకుర్తి తిరుపతిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భారతీయత పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి పరకాల అసెంబ్లీ ఎస్టీ మోర్చా ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజరాల ప్రేమేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి, డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ ఖాళి ప్రసాద్, కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, మార్త భిక్షపతిలకు, బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకే దళితుల మద్దతు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలో దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంటు వరంగల్ టికెట్ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గెలువలేక కొందరు పార్టీని బద్నాం చేయడానికి లేనిపోని కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దళితుల ఓట్లు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకే పడతాయన్నారు. దళితులు కృష్ణమాదిగ చెప్పినటువంటి మాటకు కట్టుబడి ఉండరన్నారు. ఎందుకంటే గతంలో వర్ధన్నపేట నుంచి కృష్ణ మాదిగ పోటి చేసినప్పుడు దళితుల ఓట్లు ఆయనకు ఎన్ని పడ్డాయో గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు. వరంగల్ పార్లమెంట్ టికెట్ కడియం కావ్యకు ఇచ్చినందున పర్వతగిరి మండల దళిత కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా దళిత గ్రామాలలో, దళిత వాడలలో తిరుగుతూ కష్టపడి కావ్యకే ఓటు వేయాలని ప్రచారం చేస్తామని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీకి వలస పోయిన అరూరి రమేష్ కు ఇక్కడున్నటువంటి దళితుల పవర్ ఏంటో, దళిత ఓటు బ్యాంక్ ఏందో పూర్తిగా తెలుసన్నారు. బిజెపికి ఏనాడు కూడా దళితులు ఓట్లు వేయరనే విషయం అరూరి రమేష్ మర్చిపోకూడదన్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దొబ్బేట నరసయ్య, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, మండల దళిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, తాళ్ల రమేష్, జిల్లా కనకయ్య, దండేపల్లి సైదులు, బోట్ల కనకరాజు, దామెర సదయ్య, బోట్ల కుమారస్వామి, కందికట్ల స్కైలాబ్ బాబు, మంకల శ్రీను పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాడిచెట్టి విష్ణువర్ధన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హనుమకొండ నగరానికి చెందిన కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్, గౌరవాధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘీయుల ఔన్నత్యాన్ని పెంపొందించడంలో విశేష కృషి చేయడంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కార్యవర్గంలో చర్చించిన అనంతరం పొడిచెట్టి విష్ణువర్ధన్ ను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. విష్ణువర్ధన్ ప్రస్తుతం విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం హనుమకొండ జిల్లా కోశాధికారిగా పని చేస్తున్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి విష్ణువర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ జాతీయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, సంక్షేమం విషయంలో తనవంతు కృషి చేస్తానని విష్ణువర్ధన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పొడిచెట్టి విష్ణువర్ధన్ ను విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, కుల బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను సీసీఎస్, మట్టేవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్ట్ చేశారు. దొంగ నుంచి పోలీసులు మూడు లక్షల రూపాయల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ నగరానికి చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడు. తాళం వేసి పార్కింగ్ లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడు. ఇందులో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చోరీలు, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చోరీ చేశాడు. శనివారంఉదయం సీసీఎస్, మట్టెవాడ పోలీసులు పోతన జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిండితుడుని పోలీసులు తనిఖీ చేసి విచారించగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లుగా అంగీకరించడంతో పోలీసులు నిందితుడి ఇంటి మరో మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మైనర్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీసీఎస్, మట్టేవాడ ఇన్ స్పెక్టర్లు అబ్బయ్య, తుమ్మ గోపి, సీసీఎస్ ఎస్ఐ సంపత్, ఐడీ అసిస్టెంట్ సల్మాన్ పాషా, సీసీఎస్ హెడ్ కానిస్టేబుళ్లు మున్నా, వేణుగోపాల్, రవి, కానిస్టేబుళ్లు రాములు, చంద్రశేఖర్ లను ఏసీపీ నందిరామ్ నాయక్ అభినందించారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, ములుగు :** ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించతలపెట్టిన అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను శనివారం ములుగు సీఐ రంజిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్ని మాపక కేంద్రాధికారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14 ముంబైలోని విక్టోరియా రాక్ యార్డ్ నౌకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది కర్తవ్య విధి నిర్వహణలో అమరులైనారని అన్నారు. వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు ఈ అగ్నిమాపక వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు. అందులో భాగంగానే ములుగు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ వారోత్సవాల్లో భాగంగా స్కూళ్లు, కాలేజీలు, గ్యాస్ గోదాములు, రైస్ మిల్లులు, పత్తి మిల్లులు, సినిమా టాకీసులు,పెట్రోల్ పంపులు, సూపర్ మార్కెట్, బస్టాండ్ ప్రాంగణంలో, ఆసుపత్రులు, జన సాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశాలకు వెళ్లి అగ్ని ప్రమాదం జరగకుండా, అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన నివారణ చర్యలు ఏ విధంగా ఉంటాయో అగ్నిమాపక సిబ్బంది వారి విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా చేస్తూ వారోత్సవాలను కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది టి.నగేష్ ఎల్ఎఫ్, పి.మధుసూదన్ డ్రైవర్ ఆపరేటర్, ఆర్. భార్గవ్ పాల్గొన్నారు.

## నీటి గుంతలో పడి బాలిక మృతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దుస్తులు ఉతుకుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటి గుంతలో జారీ పడి నీట మునిగి బాలిక మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అర్తి గార్డెన్ సమీపంలో చోటు చేసుకుంది. బోడ వీరన్న-కుమారి దంపతులకు ఒక కూతురు, ఒక కుమారుడు వీరు దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తల్లి తండ్రులు కూలీ పనులకు వెళ్లగా కూతురు బోడ లిఖిత (12) అనే బాలిక ఇంట్లో నుంచి దుస్తులు తీసుకొని అర్తి గార్డెన్ సమీపంలోని నీటి గుంటలోకి దిగి దుస్తులు ఉతుకుతున్న క్రమంలో ప్రమాదవ శాత్తు జారి పడి నీట మునిగి మృతి చెందింది. బాలిక మృతితో తల్లితండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాలిక మృతితో కాలనీలో విషాద చాయలు అలుముకున్నాయి.

## ఘనంగా డా జగదీష్ బాబు జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 'మనుషుల్లో మానవత్వం చచ్చిపోతోంది..ఎవరి జీవితం వారిదే..సమాజాన్ని పట్టించుకునే వాళ్లే కరువయ్యారు..ఎవరినీ చూసినా ఆస్తుల సంపాదనే తప్ప ఆత్మీయత ఎక్కడుంది?' అని నిట్టూర్చడం ఇప్పుడు సహజమైపోయింది. కానీ మనుషుల్లో ఇంకా మంచితనం మిగిలే ఉంది. సామాజిక సేవే పరమావధిగా తరించే వ్యక్తులు అరుదుగానైనా మనకు కనపడుతూనే ఉంటారు. వారిలో యూబ్లడ్ ఫౌండర్ డా.జై, జగదీష్ బాబు యలమంచిలిఒకరని చెప్పొచ్చు. ఆయన జన్మదిన వేడులను హనుమకొండ సహృదయ వృద్ధాశ్రమంలో చిలువేరు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో 120 మంది వృద్ధులకు అన్నదానం చేసి పండ్లను పంపిణీ చేశారు.

## కోటంచ ఆలయాన్ని దర్శించుకున్న సాంబారి సమ్మారావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన కోడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని ఉమ్మడి వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ సాంబారి సమ్మారావు దర్శించుకున్నారు. శనివారం ఉమ్మడి రేగొండ మండలంలోని పర్యటనలో భాగంగా సాంబారి సమ్మరావు కోటంచ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకోగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు వారికి ఆశీర్వచనం చేశారు.

# బహుజనుల చైతన్యానికి మహనీయుల స్ఫూర్తి దీక్ష

## బీఆర్ఎస్ నేత పుట్ట మధూకర్



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలో మహనీయుల పవిత్ర మాసం సందర్భంగా మహనీయుల స్ఫూర్తి దీక్ష లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ బాధ్యుడు పుట్ట మధూకర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో బహుజనులకు రాజ్యాధికారం అంతిమ ఆలోచనగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి రోజైన ఏప్రిల్ 11న 16 మంది నాయకులతో మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించడం జరిగిందని, అంబేద్కర్ జయంతి వరకు ఈ దీక్ష కొనసాగుతుందని అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆకాంక్షలు ఈ నియోజకవర్గంలోని అట్టడుగు వర్గాలైన ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అర్థం చేయించడానికి గత ఎనిమిది ఏండ్లుగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ దీక్ష స్వీకరించిన వారందరికీ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపుతో పాటు నాయకులు అందరూ కలిసి భోజనాలు ఏర్పాటు చేశారని, అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ దేశంలోని ప్రతి ఒక్కరికీ చదువు ఉండాలని, చదువు ద్వారానే జ్ఞానం వస్తుందని, చదువు చెప్పించడానికి పూలే కృషి చేస్తే, ఆనాటి బ్రాహ్మణులు పూలే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో చంపించే ప్రయత్నం చేశారని అన్నారు. బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ కు రాజ్యాంగ రచన చేయడానికి అవకాశాలు లేకుండా చేయడానికి, పార్లమెంట్ సభ్యులు కాకుండా ఓడించడానికి బ్రాహ్మణ కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేశారని తెలిపారు. అణగారిన వర్గాలు బాగుపడాలని ఆకాంక్షించిన పూలే అంబేద్కర్ ను బ్రాహ్మణ కాంగ్రెస్ నాయకులు అవమానపరచారని, అదే ఆనవాయితీ ఈ నియోజకవర్గంలో కొనసాగుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో 50 సంవత్సరాలుగా సంఖ్యాపరంగా మెజార్టీ వర్గాలను ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా ఒకే కుటుంబం పరిపాలిస్తుందని అన్నారు. మహనీయుల కార్యక్రమాలు నేను ఎమ్మెల్యే అయ్యాక 2016 నుంచి మొదలు పెట్టామని, మహనీయులను అర్థం కానీయకుండా ఉంచడానికి ప్రయత్నం చేస్తూ 2018లో కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి మహనీయులను అర్థం చేయించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నానని, ఐనా 100 కోట్లు ఖర్చు పెట్టి అదే కుటుంబం మళ్లీ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, తగరం శంకర్ లాల్, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, లింగాల రామయ్య, అలీం ఖాన్, నియోజవర్గంలోని సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వడ దెబ్బపై అవగాహన కల్పించాలి

## డీఎంహెచ్ఓ డా.కళావతి బాయి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** వేసవి కాలం దృష్ట్యా గ్రామాలలోని ప్రజలకు వడ దెబ్బపై అవగాహనా కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి అన్నారు. శనివారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఉన్న రికార్డులు, ల్యాబ్, పార్మసీలను పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో మాట్లాడి వారి వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా వేసవి కాలంలో వడదెబ్బ తగిలి వచ్చిన పేషెంట్స్ విషయంలో తక్షణమే స్పందించి వైద్యం అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతరాణి, సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది



**వరంగల్ వాయిస్, శాయంపేట :** విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని ఇంచార్జి ఎంఈఓ ఎస్. రమాదేవి అన్నారు. శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నహెచ్ఎం చిదురాల శశికళ దేవి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం శనివారం జరగగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని అన్నారు. శశికళ దేవి 20 ఏళ్ల వయసులోనే ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి శాయంపేట గ్రామంలో ఉపాధ్యాయురాలిగా జీవితం ప్రారంభించి నాలుగేళ్లు నర్సంపేటలో చేసి మిగిలిన 36 ఏళ్ళు ఇదే మండలంలో పనిచేసి, ఇక్కడే ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. హనుమకొండ జిల్లాలో 2500 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తుండగా అందులో 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు పనిచేస్తున్నారని, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. సమాజాన్ని తయారు చేసే దిశలో శశికళ దేవి పని చేస్తుండగా, ఆమె భర్త పురుషోత్తం సమాజాన్ని కాపాడే పోలీస్ శాఖలో కొనసాగుతున్నారని కొనియాడారు. అనంతరం శశికళ దేవి దంపతులను మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఎన్ ఓ వెంకటేశ్వరరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, చంద్రమౌళి, శ్రీలత, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాజా యుగంధర్, ప్రధాన కార్యదర్శి బానోతు సుధాకర్ రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ నుంచి రైతులకు నీరు అందించాలి

### స్థానిక ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని స్థానిక ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు వేసుకుంటే చేతికి అందే సమయంలో పంటపొలాలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని వాపోయారు. వరి, మొక్కజొన్న పంటలకు ఇంకా రెండు, మూడు సార్లు నీళ్లు అందిస్తే పంటలు చేతికి వస్తాయని అన్నారు. కాబట్టి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే కొన్ని చోట్ల వరి, మొక్కజొన్న పంటలు నీళ్లు అందక ఎండిపోయాయని, వెంటనే ఎండిపోయిన పంటలను సందర్శించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకొని ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని అన్నారు. ఎండిపోయిన పంటలపై సమగ్ర విచారణ జరిపి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓట్లడిగే నైతిక హక్కు లేదు

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓట్లడిగే నైతిక హక్కు లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథినిలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన బీజేపీ ఉద్యోగాల కల్పనలో విఫలమైందన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా, అన్నిరంగాల్లో తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీ నేతలు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని బండి సుధాకర్ ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలు ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలను ఉసిగొల్పి ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని బండి తెలిపారు. నిన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏది చేసినా ఒప్పేనట, ఆనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. ఇవాళ అదే పని కాంగ్రెస్ చేస్తే తప్పన్నట్లు మాట్లాడుతున్నారు. అధికారం పోయేసరికి కేటీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి సమస్యలు లేకున్నా, వీళ్లే కృత్రిమంగా సమస్యలు సృష్టిస్తున్నారని బండి సుధాకర్ గౌడ్ దుయ్యబట్టారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను మరోసారి ఓడించి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాద సతీష్, అనిల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సమ్మెట రాజు, పంథిని ఉప సర్పంచ్ మహేందర మల్లేశం, ఉప్పునూతుల సమ్మయ్య, యువజన నాయకులు గుర్రపు నిఖిల్, మదూరి రాజు, యాట సంపత్, బండి రమేశ్, దంసాని రాము, డాక్టర్ చిర్ర శ్రీనివాస్, చిర్ర రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, భద్రాచలం ఏఎస్పీ, ట్రైనీ ఎస్పీలతో కలిసి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి పోలింగ్ కేంద్రాలలో, కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులైన కరెంటు, ర్యాంపులు, టాయిలెట్లు, తాగునీరు తదితర పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎన్నికలు సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, తహసీల్దార్లు, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 26న రైతు సంఘం ఉమ్మడి జిల్లా సదస్సు



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** తెలంగాణ రైతు సంఘం గీసుకొండ మండల కమిటీ సమావేశం శనివారం కోనాయమాకులలో మండల అధ్యక్షుడు మోగిడే పీరయ్యఅధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 26న జరిగే జిల్లా సదస్సు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నష్టం చేకూర్చే విద్యుత్ సవరణ బిల్లును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ ఈనెల 26న వరంగల్ నగరంలోని అబ్బనికుంట రైతు సంఘ భవనంలో నిర్వహిస్తున్న జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా బి. చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంతి నాయమూర్తి, ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, ప్రొఫెసర్ యాదగిరి చార్యులు పాల్గొని మాట్లాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తిప్పారపు రాజు, మండల కమిటీ సభ్యులు లాడే సమ్మారావు, శంకర్రావు, బరపటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కళావతి భాయి శనివారం దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. శనివారం ఈనాడు, సాక్షి, ఆంధ్రప్రభ, నమస్తే తెలంగాణ దినపత్రికలలో వచ్చిన వార్త గ్లూకోస్ బాటిల్ లో ఫంగస్ ప్రతికూల వార్తలపై దర్యాప్తు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఈ నెల 5న దాట్ల గ్రామానికి చెందిన నరికట్ల సునీత భర్త మనోజ్ కు 2 గ్లూకోజ్ బాటిల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో ఒకటి ఆర్ఎల్, మరొకటి ఎన్ఎస్, నిన్న 12న వినియోగించుకోవడానికి సిద్ధమయ్యారని తీసి పరీక్షించగా ఆర్ఎల్ నాచు ఫంగస్ ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని మనోజ్ పలు పత్రికల వారికి చెప్పడంలో జరిగిందని, కానీ, నిజానికి ఈ ఆర్ఎల్ బాటిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి ద్వారా ఇచ్చింది కాదన్నారు. ఈ బ్యాచ్ నెంబరు ప్రభుత్వం ద్వారా సప్లై చేసినది కాదని నిర్ధారించారు. అలాగే ఈ ఆర్ఎల్ బాటిల్ పగిలి ఉండడం ద్వారా ఫంగస్ వచ్చిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. సిబ్బందిపై విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. పై విచారణలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ ఏ.అంబరీష, వైద్యాధికారి డాక్టర్ చైతన్య, సీహెచ్ఓ బాలాజీ, పీహెచ్ఎన్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత బీజేపీని ఓడించండి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలన చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. హనుమకొండ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం వేల్పుల సారంగపాణి అధ్యక్షతన శనివారం హనుమకొండలోని బాలసముద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి హాజరై మాట్లాడుతూ గత 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య పాలన అంతమై పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందన్నారు. అనంతరం ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ మాట్లాడుతూ మతోన్మాదం ఈ దేశానికి అత్యంత ప్రమాదకరమైందని ఆ రోజే భగత్ సింగ్ అన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, జిల్లా నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్ముల రామ్మూర్తి, రామ రాజేష్ ఖన్నా, బత్తిని సదానందం, అనుకారి అశోక్, ఆదరి రమేష్, కర్రే లక్ష్మణ్, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, వేల్పుల వీరేశం, చిన్నాల అజయ్,గుంటి రాజేందర్, వనజ, రాసమల్ల దీన, మేకల శంకర్, వల్లపు వెంకన్న, అద్వైత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**వరంగల్ వాయిస్. రేగొండ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. శుక్రవారం మండలంలోని భాగిర్తిపేట ఎక్స్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని డీసీఎం వ్యాన్ ఢీ కొట్టిన సంఘటనలో మహారాష్ట్రలోని గచ్చిరౌలి జిల్లా బాంబ్రాఘాట్ మండలం శోభనగర్ చెందిన లాల్స్ వాలే తిలామి అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఎన్ రవికుమార్ తెలిపారు.

# రోగులకు ఫార్మసిస్ట్ తొలి వైద్యుడు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో డాక్టర్ శరవణ భవ రచించిన క్లినికల్ రీసెర్చ్ పుస్తకావిష్కరణ సభకు కేయూ ఫార్మసీ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, ప్రొఫెసర్ వై నరసింహారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ పుస్తకావిష్కరణలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ లా పాత్ర చాలా ముఖ్యమైనదని, కీలక పాత్ర వహిస్తుందని, 100 శాతం ఫార్మసిస్టుల చేత ఔషధాలు డిస్పెన్సస్ చేయబడినచో ప్రజల ఆరోగ్యానికి 100 శాతం భద్రత ఉంటుందన్నారు. ఫార్మసిస్టుకు ఉన్న ఔషధ జ్ఞానం, రోగాల మీద ఉన్న అవగాహనతో అవసరాన్ని బట్టి పేషెంట్ కు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా సరియైన మోతాదులో ఓటీసీ డ్రగ్స్ ను డిస్పెన్స్ చేస్తారు. కాబట్టి ఫార్మసిస్టును ప్రైమరీ డాక్టర్ గా వర్ణిస్తారని తెలిపారు. ఏ మందు అయినా మోతాదును మించి ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరం కాబట్టి, ఏ మందు ఎంత మోతాదులో ఏ రోగానికి తీసుకోవాలన్న విషయం తెలిసిన ఒక అర్హత కలిగిన ఫార్మసిస్ట్ కు మాత్రమే తెలిసి ఉంటుందన్నారు. అర్హత కలిగిన ఫార్మసిస్టు లేకుండా నడపబడుతున్న మందుల షాపులలో మందులు మీరు తీసుకొని వాడితే మీ ఆరోగ్య భద్రత పెను ప్రమాదంలోనికి వెళ్లిపోయిందని చెప్పవచ్చున్నారు. అందుకని ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాలంటే ఫార్మసిస్టు లేకుండా డాక్టర్ చిట్టి ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు వాడకూడదన్నారు. రెండవ ముఖ్యఅతిథిగా డాక్టర్ వి.చంద్రశేఖర్ సూపరింటెండెంట్ ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ వారు ప్రసంగిస్తూ పుస్తక ఆవిష్కరణ అనేది చాలా కష్టంతో జ్ఞానంతో కూడుకున్నదని, కొందరికే సాధ్యమవుతుందని డాక్టర్ బీఎస్ శరవణ భవ, డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు అభినందించి ఎంతోమంది ఫార్మసీ విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగకరమైన ఈ క్లినికల్ రీసెర్చ్ పుస్తకం ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని ప్రజల క్షేమం కోసం ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఆచరణలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ వీరు రచించినటువంటి క్లినికల్ రీసెర్చ్ పుస్తకం పీసీఐ సిలబస్ ప్రకారం యావత్ భారతదేశానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బి శివసుబ్రమణ్యం, ప్రముఖ కార్డియాలజిస్ట్ మమతారెడ్డి, ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ మానస సౌమ్య, భద్రకాళీ దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, శ్రీదేవి సహజ వయస్ ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సీహెచ్ దేవేందర్ రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డిసెంబర్ ఎడ్యుకేషనల్ సోసైటీ, డాక్టర్ సీహెచ్ వాహిని దేవి, అకాడమిక్ డైరెక్టర్, వాగ్దేవి కాలేజేస్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రచయితలను అభినందించారు.



# టెనెంట్ ఫ్యామిలీ

సత్యం సినిమాతో అద్భుతమైన కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ నటుడు సత్యం రాజేశ్ ఆ తర్వాత కామెడియన్‌గా తనకంటూ సెపరేట్ ఇమేజ్ సంపాదించుకున్నాడు. ఇక ఈ కామెడియన్ హీరోగా మారిన విషయం తెలిసిందే. గతేడాది 'మా ఊరి పొలిమేర' 2 అంటూ వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు. 'మా ఊరి పొలిమేర'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం బ్లాక్ మేజిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం సత్యం రాజేష్ వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. తాజాగా రాజేష్ నటిస్తున్న తాజా చిత్రం టెనంట్ ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రానికి వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియజేసేలా ఈ ట్రైలర్ సాగింది. ఇక ఈ సినిమాను శ్రీరామనవమి కానుకగా ఏప్రిల్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు.



# ఆ విషయాల గురించి ఆలోచించను


వరుస విజయాలు అందుకుంటూ జోష్ మీద ఉన్నారు రష్మిక ఇటీవల 'యానిమల్'లో తన నటనతో మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విజయాలను పెద్దగా పట్టించుకోనన్నారు. దానికి గల కారణాన్ని వివరించారు. నాకంటే అందమైన, తెలివైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వాళ్ల నటనలోనూ ప్రతిభావంతులే. మనల్ని మనం నిరూపించుకునే అవకాశం కొద్దిమందికే వస్తుంది. నాకు అలాంటి అవకాశాలు వచ్చాయి కాబట్టే ఈ స్థానంలో ఉన్నాను. నన్ను గుర్తించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి. కెరీర్‌లో సాధించిన జయాపజయాలను పట్టించుకోకూడదు. ఏ రంగంలోనైనా అవి సాధారణం. ఇటీవలే ఈవిషయాన్ని తెలుసుకున్నాను. మనం చేసే ప్రతీ పనిని ప్రేక్షకులు గమనిస్తారు. ప్రశంసలు, విమర్శలు ఎదురవుతాయి. వాటి గురించి ఆలోచిస్తే మానసికంగా కుంగిపోతాం. జీవితంలో ముందుకుసాగలేం. అందుకే వాటిని పట్టించుకోను అని చెప్పారు. ప్రస్తుతం రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప2'లో నటిస్తున్నారు. అందులో శ్రీవల్లిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'పుష్ప' బాక్సాఫీసు వద్ద అత్యధిక వసూళ్లు రాబట్టడం, అందులోని నటనకుగాను అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు రావడం, దేవిశ్రీ ప్రసాద్‌కు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఈ సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రష్మిక లుక్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది.




# రామ్, జాన్వీలతో జగదేకవీరుడికి సీక్వెల్ ?

## నేను చేయలేని పాత్రను తేజ చేశాడు

### చిరంజీవి మనోగతం



సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి హాజరయ్యారు. ఈ ఈవెంట్లో రాజీవ్ మసంద్ అడిగిన పలు ప్రశ్నలకు చిరు సమాధానం కూడా చెప్పాడు. ఈ నేపథ్యంలోనే 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ గురించి మాట్లాడుతూ చిరు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రామ్ చరణ్ ఈ మధ్య ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన తో ఒక మూవీ ప్రారంభించాడు. ఈ మూవీలో హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తుంది. అయితే మూవీ లాంచ్ ఈవెంట్‌లో జాన్వీతో మాట్లాడుతున్నప్పుడు కొంచె భావోద్వేగంగా అనిపించింది. అమెని చూస్తున్నప్పుడు శ్రీదేవి గుర్తుకువచ్చింది. ఇండస్ట్రీ మంచి నటిని కోల్పోయింది. రామ్‌చరణ్, జాన్వీ కపూర్ 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ తీస్తే చూడాలని ఉంది.' అంటూ చిరు వెల్లడించాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే హనుమాన్ ఫేమ్ తేజ సజ్జానిని ప్రశంసించాడు. తేజాను చూపిస్తూ 25 ఏళ్ల క్రితమే బాలనటుడి సినిమాలోకి రంగ ప్రవేశం చేశాడని, ఇంద్ర చిత్రంలో నటించాడని, ఇప్పుడు హనుమాన్ సినిమాలో నటించి అందరి ప్రేమలను పొందాడని కొనియాడారు. అతడికి టాలీవుడ్ లో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదని, తనని అభిమానిస్తూ, తన చిత్రాల్ని స్ఫూర్తిగా తీసుకొని హీరో అయ్యాడని, హనుమాన్ తో తనని తాను నిరూపించుకున్నాడని పేర్కొన్నారు. 'నేను కూడా హనుమాన్ పై ఎప్పటి నుంచో సినిమా చేయాలని కున్నానని, కాను కుదరలేదని', తన ప్రయాత్నానికి ముందే తేజా చేసి చూపించాడని చిరు మెచ్చుకున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. చిరు ప్రస్తుతం విశ్వంభర సినిమాలో నటిస్తున్నాడు. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో త్రిష కథనాయికగా నటిస్తుంది.



# మనోజ్ దంపతులకు పాప

టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్‌అభిమానులకు శుభవార్త. మంచు మనోజ్ దంపతులు తల్లిదండ్రులయ్యారు. శనివారం ఉదయం మంచు మౌనిక పండంటి పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని మంచు లక్ష్మి సోషల్ మీడియాలో రాసుకోస్తూ.. మా ఇంట్లోకి చిన్న దేవత వచ్చింది. మనోజ్ -మౌనిక దంపతులు పాపకి జన్మనిచ్చారు. అన్నగా ధైరవ్ సంతోషంగా ఉన్నాడు. అప్పుడే తనకి ఎంఎం పులి అనే నిక్ నేమ్ కూడా పెట్టాము. శివుడి ఆశీస్సులు ఈ ఫ్యామిలీపై ఉండాలని కోరుకుంటున్నాను అని మంచు లక్ష్మి రాసుకోచ్చింది.



# కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు

## వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

### చిట్యాల మండలం ముఖ్య కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కేంద్రంలో బీజేపీ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లేక నష్టం పోయారని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే మతతత్వ పార్టీ, దుర్మార్గపు పార్టీ అని ఎద్దేవా చేశారు. బీజేపీ సర్కార్‌లో దళితులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.బీజేపీ, బీఆర్ఎస్ లు ఒక్కటేనని దుయ్యబట్టారు. వీరిలో ఎవరికి ఓటు వేసిన నష్టపోయేది ప్రజలే అన్నారు. భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 32 వేల ఉద్యోగాలను కల్పించిదన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ వారి ఆదరణను పొందుతుందన్నారు. వరంగల్ జిల్లాలో పేదలకు వైద్యం అందించడంతో పాటు, కడియ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదిస్తే మీతో ఉండి ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కావ్య హామీ ఇచ్చారు. చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జాతీయ కార్యదర్శి కత్తి వేంకట స్వామి, మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మార్క విజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాం నరసింహారెడ్డి, జడ్పిటిసిలు తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ అనిల్, మాజీ జడ్పిటిసి సాయిలు, మరియు ముఖ్య నాయకులు కిషన్ మధు వంశీకృష్ణ రాయకుండు, కామిని రత్నాకర్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్చితే క్రిమినల్ కేసులు

## ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లలో ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక తనిఖీలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమర్చుకున్న సైలెన్సర్లపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన 25పైగా ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుంచి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు భారీ మొత్తంలో జరిమానాలు విధించారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎట్టి పరిస్థితిలో సైలెన్స్ మార్పులను ప్రోత్సహించవద్దని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమములో హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు షుకూర్ పాషా, శ్రీధర్ నాగబాబు, ట్రాఫిక్ ఎస్సైలు యుగేందర్, ఉమాకాంత్, సూర్యనారాయణ, ఆర్ఎస్ఐలు పూర్ణచందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్, నాగరాజు, రమేష్, మనోజ్, వేణుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు

## పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య




**వరంగల్ వాయిస్, వరంగల్ :** అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# మనువాదాన్ని ఓడిద్దాం..

## జ్యోతిబాపూలే, అంబేద్కర్ బాటలో నడుద్దాం

### సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులను స్మరించుకునే మాసమని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి అన్నారు. బిటి రణదివే, జ్యోతి రావు పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన పోరాటాలు, ఉద్యమాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శనివారం వరంగల్ పాత బీట్ బజార్ లో సామాజిక ఉద్యమ నిధిని కార్మికులు, వ్యాపార వర్గాల నుంచి వసూలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి మాట్లాడుతూ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే మహిళా జాతి విముక్తి కోసం, మహిళల చదువు కోసం కృషి చేశారన్నారు. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కుల వివక్షత, అంటరానితనం, అసమానతలపై పోరాడారని భారతదేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చి భారతదేశ దశ దిశను మార్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, గున్నాల ప్రభాకర్, ఎం.ఉపేందర్, అప్పాజీ, వాణి, మద్దూర్ రవీందర్, ఎస్ కే యాకూబ్ పాషా, అడ్డగట్ల మురళి, వేముల పెంటయ్య, ఇదగాని లక్ష్మి, ఎల్లమ్మ, రాజ్ కుమార్, ఎస్కే మహబూబ్ పాల్గొన్నారు.

# పద్మశాలీల సంక్షేమానికి కృషి

## అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాందేవ్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** పద్మశాలీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా 40వ డివిజన్ పద్మశాలి అభివృద్ధి కమిటీ కృషి చేస్తుందని కమిటీ అధ్యక్షుడు దాసి రాందేవ్ తెలిపారు. స్థానికంగా శనివారం నిర్వహించిన సమావేశంలో రాందేవ్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతికి చెందిన పద్మశాలి కులస్థులను అభివృద్ధిలోకి తీసుకురావడంతో పాటు ప్రాథమియన ఉన్నత విద్యకు కమిటీ ద్వారా ప్రోత్సాహాలు అందించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పథకాల్లో ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి అంకం వైకుంఠం, కోశాధికారి అంకం మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ హంట్‌కు హాజరుకండి

## మంత్రి సురేఖను ఆహ్వానించిన హ్యాండ్ బాల్ గేమ్ అసోసియేషన్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 'తెలంగాణ హ్యాండ్ బాల్ టాలెంట్ హంట్' పేరుతో ఏప్రిల్ 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న అండర్ 15 బాలుర క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను నిర్వాహకులు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ, నిర్వాహకులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ సంయుక్తంగా ఈ క్రీడలను నిర్వహించనున్నారు. మంత్రిని కలిసిన వారిలో హ్యాండ్ బాల్ గేమ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కన్వీనర్ కాసర్ల ఇంద్రసేనారెడ్డి, నిమ్మల సుధీర్ తదితరులున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com